సబ్ కలెక్టర్‌ను కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నూతనంగా బాధ్యతలను చేపట్టిన సబ్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్‌ను రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జాహిద్ అలీ ఆధ్వర్యంలో గురువారం ముస్లిములు కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ముస్లిం మైనార్టీలు పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా, మైనార్టీ పట్టణ అధ్యక్షులు మసూద్ అలీఖాన్, కౌన్సిలర్ ఇనాయతుల్లా, అంజద్, ఖాజా మొహిద్దిన్, మజీద్, ఖాదర్ బాషా, ఖాజా, అలీం, మహబూబ్ బాషా, షాకిర్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

తెలుగు సాహిత్య వెలుగు రేఖ వేమన : కలెక్టర్

వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో పద్యాలు రాసి సాహిత్యాన్ని సమాజానికి చేరువ చేసిన ఘనత యోగి వేమనకు దక్కుతుందని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. గురువారం విశ్వకవి యోగి వేమన జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాకవి యోగి వేమన తెలుగు సాహితీ రంగానికి అందించిన పద్యాలు గొప్ప సంపదన్నారు. వేమన పద్యాలు సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వం అందించి సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శినికుడు వేమన అరని పేర్కొన్నారు. వేమన తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసి అరుదైన స్థానం పొందిన గొప్ప మహనీయుడుగా పేరు పొందారన్నారు. తెలుగు భాషను, భావాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత వేమనకే దక్కుతుందన్నారు. వేమన ప్రతి రంగాన్ని నిశితంగా పరిశీలించి అప్పటి సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలపై తనదైన శైలిలో నిర్భయంగా నిజాయితీగా వర్ణించారన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమూర్తి, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ విభాగపు సూపరింటెండెంట్ శ్రావణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **డిఇఒ కార్యాలయంలో..** యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గొప్పదనాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఒ ఎద్దుల రాఘవరెడ్డి మాట్లాడుతూ యోగి వేమన జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రతి సంవత్సరం జనవరి 19న అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం వలన ఆ మహాకవికి సముచిత గౌరవం లభించిందన్నారు. భాషలో, భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత వేమనదేనన్నారు. కులాన్ని నిరసించడమే కాకుండా సమాజంలోని అన్ని అసమానతలు పోయి మనుషులు మానవీయంగా ఎదగాలని వేమన కోరుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రమాదేవి, పిఆర్‌టియు రాష్ట్ర క్రమ శిక్షణా సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, సంబేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్‌రావు, నరసింహులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి:** వేమన జయంతిని రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రాస్ రోడ్ బీడీ కాలనీ వద్ద రెడ్డి జెఎసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు వై.ఆదినారాయణరెడ్డిల ఆధ్వర్యంలో వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సహదేవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, మోహనరెడ్డి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ద్వారకనాథరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు టి.రామచంద్రారెడ్డి, కోశాధికారి అంకిరెడ్డి, ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి, సహాయ కార్యదర్శి కె.సుధాకర్‌రెడ్డి, న్యాయ సలహాదారులు ఎ.శివరాం రెడ్డి, వైవి.విశ్వేశ్వరరెడ్డి, సమన్వయకర్త పి.రామమోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజారెడ్డి, డి.మల్‌రెడ్డి, ఆర్.శివకుమార్‌రెడ్డి, జె.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **పీలేరు:** వేమన తెలుగు ప్రజలకు సదా గుర్తుండే ప్రజాకవి అని సిఆర్‌పి, తెలుగు భాషా సమితి అధ్యక్షుడు జలకనూరి మురళీధర్ రాజు, ఉపాధ్యాయులు తెలిపారు. వేమన చిత్ర టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, జగన్మోహన్, కృష్ణమూర్తి, మునిరత్న, సిఆర్‌పిలు మాధవి, అశోక్, నాగరాజు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'పథకాల లబ్ధి సంతృప్త స్థాయిలో అందేలా కృషి'

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, స్పందన గ్రీవెన్స్, ఎపిఐఐసి భూముల మ్యుటేషన్స్, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, మత్స్యశాఖ, గృహ నిర్మాణంలో ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, గ్రామ వార్డు సచివాలయాలు, గడప గడపకూ మన ప్రభుత్వం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని మినీ విసీ హాల్ నుంచి కలెక్టర్ గిరీష పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ గిరీష మాట్లాడుతూ జిల్లాలో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అందరూ సమన్వయంగా కృషి చేయాలన్నారు. రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఫైనల్ ఆర్ఒఆర్, పోస్ట్ ఆంఒఆర్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, రీ సర్వేలో ఆయా దశలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. 2022-23 రబి ఇ-క్రాప్ బుకింగ్‌ను, పిఎం కిసాన్ ఇకెవైసి కార్యక్రమాలను పటిష్టవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాలలో ఖాళీలను భర్తీ చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గిరీష, అధికారులు

ఖర్చులు తగ్గించే ప్రయోగాలు చేయాలి

- కిసాన్ మేళాలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకునేలా భవిష్యత్‌లో ఇతర ప్రాంతాలు, దేశాల టెక్నాలజీలను ఉపయోగించి ప్రయోగాలు చేస్తే బావుంటుందని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఊటుకూరులోని వ్యవసాయక పరిశోధన కేంద్రంలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసేకరణ, విత్తన గోడౌన్లు, పంట బీమా అందించడం ప్రభుత్వ ఘనతేనన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి మాట్లాడుతూ 2019లో 31వ స్థానంలో నుంచి ప్రస్తుతం 11వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. 2022లో అత్యున్నత స్కాచ్ అవార్డు కూడా పొందామని చెప్పారు. డ్రోన్ టెక్నాలజీలో డిసిజిఎ సర్టిఫికెట్ ఒక్క ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విద్యాలయానికే దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎపిలో 2 వేల రైతు భరోసా కేంద్రాలకు డ్రోన్లు సరఫరా చేసేందుకు రూ.200 కోట్ల బడ్జెట్ ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. దీని కోసం ఫైలట్స్, కో-ఫైలట్స్‌కు 12 రోజుల పాటు కడప, తిరుపతి, విజయనగరం, మారుటేరులలో శిక్షణ ఇచ్చేందుకు అనుమతి లభించిందని చెప్పారు. ఊటుకూరులో మొట్టమొదటి సారిగా కిసాన్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకునేందుకు వాడే ఎరువులు ఇక్కడి నుంచే ఉత్పత్తి కావడం గర్వకారణమని పేర్కొన్నారు. **ఆకట్టుకున్న ప్రదర్శనలు..** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన కొత్త రకాల విత్తనాలు, జీవన ఎరువుల, నమూనా పంటలు, సూక్ష్మ రూప యంత్రీకరణ మోడల్స్, పుస్తకాలు, పురుగుల మందు వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రదర్శించిన స్టాల్స్‌ను మేళాకు హాజరైన రైతులు, మహిళా రైతులు వ్యవసాయాధికారులు, ప్రధాన శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు వీక్షించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఉన్న వివిధ నమూనా పంటరకాలను, పరిశోధన క్షేత్రాలను, ప్రదర్శన యూనిట్లను సందర్శించారు. **రైతులకు బహుమతులు..** వ్యవసాయ క్విజ్‌లో ప్రతిభ కనబరిచిన రైతులు సదాశివారెడ్డి, సత్యంరెడ్డి, పి.వెంకటసుదర్శన్, డీలర్లు నాగవేణికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శాస్త్రవేత్తలు, రైతుల చర్చాగోష్టి ద్వారా రైతులు వివిధ పంటల సాగులో ఎదురయ్యే సమస్యలకు తగిన సలహాలు, సూచనలు పొందారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యానవన సలహాదారులు ప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్, తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల ఎఒలు, ప్రధాన శాస్త్రవేతులు, ఏరువాక, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అర్హులైన అబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వ వార్డులో పర్యటించారు. ఎమ్మెల్యేకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ చైర్మన్ తట్టి శారదమ్మ ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం శ్రీనివాసులురెడ్డి ఇంటి వద్ద నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అవినీతి రహిత పరిపాలన అందిస్తూ, సమస్యలను ఎక్కడికక్కడే, ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ ఆజాం, జింక వెంకట చలపతి, వార్డు కౌన్సిలర్ సరిత బాలగంగాధర్‌రెడ్డి, దండు కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి వీరబల్లి

వాహనదారులు రోడ్డు నియమాలను పాటించకపోతే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెడ్ కానిస్టేబుల్ రాజు వాహనదారులను హెచ్చరించారు. గురువారం స్థానిక మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోరాదని అన్నారు. వాహనాలకు సరైన పత్రాలు లేకుంటే జరిమానా విధిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి- రాయచోటి

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వై రాఘవరెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం ఆయన రాయచోటి మండలంలోని బోయపల్లి, అబ్బవరం, ముసలిరెడ్డి గారి పల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను, నోటు పుస్తకాలను పరిశీలించారు. సంగ్రహణాత్మక మూల్యాంకం -1 సమాధాన పత్రాలను విద్యార్థులకు ఇచ్చింది లేనిది విచారించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించాలన్నారు. విద్యార్థులతో సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. విద్యార్థులు తప్పుగా రాసిన ప్రశ్నలకు సమాధానాలను వారి నోటు పుస్తకంలో రాయించి, తిరిగి మూల్యాంకనం చేయాలన్నారు. పరీక్షలో వచ్చిన ప్రతి ప్రశ్నకు విద్యార్థులకు సమాధానాలు తెలిసి ఉండాలి అన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపుదలకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని, సామర్థ్యాల వారీగా ప్రతి విద్యార్థి ప్రతిభను విశ్లేషించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ రాఘవరెడ్డి

అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

రాయచోటి: జిల్లాలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా కేటాయించిన లక్ష్యాలను బాధ్యతా యుతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురు వారం రాయచోటి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అసోసియేషన్-2023 నూతన సంవత్సర డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ పి.వి ప్రసన్నకుమార్, జిల్లా సంఘం సభ్యులు సురేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, రాజేష్‌నాయక్, బి.హరి, మిథున్ చక్రవర్తి, రాయచోటి డిఇఇ, ఎఇఇలు దినేష్, జయచంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

'సంఘం శరణం గచ్ఛామి'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర వారి బోధనల ఆధారంగా రూపొందించడం అద్భుతమైన దృశ్య కావ్య 'సంఘం శరణం గచ్ఛామి'ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతగలు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న స్థానిక అలీమాబాద్ వీధిలోని గాఫారియ ఫంక్షన్ హాల్‌లో ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఇప్పటికి అనేక చోట్ల నిత్య రూపాన్ని ప్రదర్శించారని చెప్పారు. సామాజిక సంఘాలు, ఉద్యోగులు విద్యార్థులు, మేధావులు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం అందరూ హాజరై తిలకించాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ పెంచలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు

గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

అతిథి భవన నిర్మాణ పనులు వేగవంతం : గిరీష

ప్రజాశక్తి రాయచోటి

అతిథి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి సాయి ఇన్‌స్టిట్యూట్ ఎదురుగా నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనం మొత్తం కలియతిరిగి లోపల, వెలుపల జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులలో రాజీ పడరాదని అధికారులకు సూచించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గెస్ట్ హౌస్ వరకు జరుగుతున్న రహదారి పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, రాయచోటి తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, ఇంజినీరింగ్ విభాగం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

వాల్మీకిపురం: జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్, నెట్‌బాల్ క్రీడాపోటీలకు వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి తెలిపారు. గురువారం స్థానిక కళాశాలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థులు మమత, గాయత్రి ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో వీరిద్దరు పాల్గొని, నేషనల్స్‌కు ఎంపికయ్యారని తెలిపారు. వీరు త్వరలో జరగబోయే నేషనల్స్‌లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపిక పట్ల కళాశాల బృందం, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పిడి మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

పర్వతారోహణకు 'అర్చన' విద్యార్థి...

రాయచోటి: అర్చన విద్యాసంస్థలలో డిగ్రీ బీకాం కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి.భాను ప్రకాష్ జమ్ము కాశ్మీర్‌లో నిర్వహించే 57వ బేసిక్ సిక్కింగ్ పర్వతారోహణకు ఎంపికైనట్లు విద్యా సంస్థల కరస్పాండెంట్ మదనమోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 26 మంది విద్యార్థులలో ఆంధ్రప్రదేశ్ నుంచి తమ విద్యాసంస్థలలో చదువుతున్న ఏకైక విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం అన్నారు. రాబోయే కాలంలో కష్టపడి మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఎన్‌సిసి టీచర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ మౌలాలి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకిపురం : జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపల్

స్మార్ట్ మీటర్లతో ఉపయోగం శూన్యం : 'బత్యాల'

సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమని, ఉపయోగం శూన్యమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు తెలియజేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. స్మార్ట్ మీటర్ల వలన వినియోగదారులకు ఒక్క లాభం ప్రభుత్వం చూపిస్తే తాము వంద నష్టాలను చూపిస్తామని తెలియజేశారు. స్మార్ట్ మీటర్ల ఆలోచన తయారీదారుల లబ్ధి కోసమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ కమిషన్ 19 నుంచి 21వ తేదీ వరకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సంబంధించి వినతులకు అవకాశం కల్పించిందని.. అమలుపరచడం, వినతులు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.90 కోట్ల మంది మీటర్లు వినియోగిస్తున్నారని, గృహాలు, పరిశ్రమలు, మోటార్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారని, దీనివలన రూ.1500 కోట్ల రైతులు, ప్రజల మీద భారం పడుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను తయారు చేసే కంపెనీల నుంచి రూ.కోట్ల కమీషన్లు దండుకునేందుకే ముఖ్యమంత్రి ఈ మీటర్ల పథకాన్ని తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తెలుగుదేశం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రజలు, రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుబ్బనరసయ్య నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వేణుగోపాల్, మైనారిటీ నాయకులు అబూబకర్, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని డిఎస్‌పి కేశప్ప పేర్కొన్నారు. 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదని తెలిపారు. బాధ్యత కలిగిన వారుగా వాహనాన్ని నడిపి ప్రమాద రహిత దేశంగా నిలవాలని ఆటోలలో స్కూలు విద్యార్థులు ప్రయాణించటం చాలా ప్రమాదకరమని చెప్పారు. పాఠశాల యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మదనపల్లి రవాణాశాఖ అధికారి పి.దినేష్ చంద్ర మాట్లాడుతూ డ్రైవర్లు చేసేటప్పుడు చాలామంది నిర్లక్ష్యంగా సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ చేయడం వల్ల ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయన్నారు. డ్రైవింగ్ సమయంలో తమ కుటుంబాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని సూచించారు. ఉప రవాణాఉప రవాణా శాఖ అధికారి శివలింగయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనం ముందు దేవుడి ఫోటో కన్నా మీ కుటుంబ సభ్యులకు ఫోటో ఉంచుకోవడం శ్రేయస్కరమని సూచించారు. సమావేశంలో ఉప రవాణాశాఖ అధికారి అజయ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ జి.చంద్రమోహన్, నిమ్మనపల్లి ఎస్ఐ ఫాతిమా, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ దైవాదీనం

ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

రైతులు భూసమస్యల పరిష్కారం కోసం ఆన్లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలు, విఆర్‌ఎలతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఒకే సర్వే నెంబరు ఒక రైతు కంటే అనేకమంది రైతులు ఉండి ఆ భూమి సబ్ డివిజన్ కాకుండా ఉంటే ఎఫ్‌ఎంబిలో వెరిఫై పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 38వేల సర్వే నెంబర్లు ఉన్నాయని అన్నారు. కొన్ని భూములు ఆన్లైన్ కాకుండా ఉండటం, కొన్ని భూములు తొలగించకుండా ఉంటే వారందరికీ సరిచేసుకునే అవకాశం ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో విఆర్‌ఒలు, విఆర్‌ఎలు అందుబాటులో ఉండి ఒక సర్వేనెంబర్‌లో ఉన్న రైతులకు సంబంధించిన సమాచారం తీసుకొని, వారికి చనిపోయిన వారివి, కొత్తగా కొన్నవారికి, భూములు పోగొట్టుకున్న వారు కూడా సరిచేసుకోవచ్చని అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు, విఆర్‌ఎలు శ్రీనివాసులు, గంగాధర, కుమార్ విజయ్ పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంలో తనిఖీ

కలకడ : మండల కేంద్రమైన కలకడ సచివాలయాన్ని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ గురువారం తనిఖీ చేశారు. సచివాలయం లోని సిబ్బంది హాజరు, రిజిష్టర్లు, మూమెంట్ రిజిష్టర్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న నవరత్నాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించి, ప్రజలకు చేరువగా వారి సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నందిని, సచివాలయసిబ్బంది శ్రీలత, శ్రీవాసులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నిమ్మనపల్లె: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఎంఇఒ రాజగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నామన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయులు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సౌమ్యనాథుని సేవలో టిటిడి జెఇఒ

నందలూరు : జిల్లాలో చారిత్రాత్మక ప్రసిద్ధిగాంచిన నందలూరు శ్రీ సౌమ్య స్వామి ఆలయాన్ని గురువారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పరిశీలించారు. సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని టిటిడి విలీనం చేసుకున్న తర్వాత మొదటిసారిగా జెఇఒ వీరబ్రహ్మం పర్యవేక్షణకు వచ్చారు. విధులు నిర్వహిస్తున్న పూజారులతో అధికారులతో ఆయన సమావేశమై దేవాలయం విధి విధానాల గురించి, దేవాలయానికి సంబంధించిన అనేక విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి జెఇఒని కలిసి పలువంశాల పైన చర్చించారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ సౌమ్యనాథస్వామి దేవాలయం టిటిడిలో విలీనం అయిన తర్వాత అభివృద్ధికి నోచుకోవడం లేదని, దేవాలయానికి ఎటువంటి ఉపయోగకర కార్యక్రమాలు చేయడం లేదని కొంతమంది చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. టిటిడి ఒక పెద్ద వ్యవస్థని దేవుడు కార్యం దగ్గర ఎటువంటి కాలయాపన ఇంతవరకు జరగలేదని, కేవలం ఆర్కియాలజికి సంబంధించిన ఉత్తర్వుల కోసం వేచి ఉన్నామని తెలిపారు. త్వరితగతిన ఉత్తర్వులు ఇవ్వాలని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఎంపిపి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, వైసిపి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు సన్మానం

ఓబులవారిపల్లి : రాజంపేట సబ్ కలెక్టర్ పరహాన్‌అహ్మద్‌ను గురువారం గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మంగంపేట పునరావాస గ్రామాల సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి ఆ గ్రామా లను తరలించేందుకు కృషి చేస్తానని తెలిపారని భరత్ కుమార్ తెలిపారు.

ప్రాణం చాలా విలువైంది : ఎంవిఐ

రాజంపేట అర్బన్ : ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రతి వాహనదారుడుకి సమయం విలువైనదే కానీ ప్రాణం అంతకంటే విలువైనదని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం ఎంవిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి సీతారామిరెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట డివిజన్‌లోని ఏడు మండలాలలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు ఒక మండలంలో ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఆటో ఓనర్స్ సీటు పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకోరాదన్నారు. గడచిన రెండేళ్లతో పోలిస్తే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు.

కేన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

పీలేరు: శరీర సహజమార్పులను గమనిస్తూ ఆరోగ్యంగా జీవిద్దామని, ఇందుకు అందరికీ అవగాహన అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. గురువారం పీలేరు చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు కేన్సర్ నివారణ చర్యలు అనే అంశంపై డాక్టర్ అవగాహన కల్పించారు. కేన్సర్లలో ఒకటైన గర్భాశయ కేన్సర్, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పివి) వల్ల సంభవిస్తుందని, కొందరిలో కేన్సర్ వ్యాధి ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకుండా ఉండచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ తన శరీరంలో కలిగే ప్రతికూల మార్పులు గమనిస్తూ ఉండాలన్నారు. రుతుక్రమంలో భిన్నమైన మార్పులు, అధిక స్రావాలు, నడుము, కడుపు నొప్పి, అలసట, బరువు తగ్గడం, ఆకలి మందగింగచడం, మూత్ర విసర్జనలో నొప్పి, మొదలగు లక్షణాలుంటే తక్షణం డాక్టర్ సలహాలు, సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యకర ఆలోచనలు కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, కళాశాల ప్రిన్సిపల్ నాగార్జునరెడ్డి, పర్యవేక్షకులు కుసుమ, ఎఎన్‌ఎం విజయకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

MADANAPALLE MUNICIPALITY

Roc. No.553/F1/2015 Dated:19.01.2023

REQUEST FOR PROPOSAL

The proposals are invited to out source the work of Animal Birth Control and Anti Rabies Vaccine for Stray dogs in the Madanapalle Municipality area from Animal Welfare Organizations and who can take up and perform sterilization cum anti Rabies Vaccination.

Madanapalle Municipality shall provide logistic support and required infrastructure facilities like kennels, Operation theater with equipment.

Interested and eligible Animal Welfare Organizations may submit their Proposals to the under signed on or before 25.01.2023.

The terms & Conditions, Scope of work any information related can be obtained from the"undersigned in this office during working hours on or before 21.01.2023

COMMISSIONER
MADANAPALLE MUNICIPALITY

పేదల సంక్షేమమే ధ్యేయం : 'మేడా'

ప్రజాశక్తి-వీరబల్లి

వైసిపి ప్రభుత్వ మూడేళ్ల పాలనలో అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌ను గురువారం ఆయన ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయవ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఎక్కువగా విద్యుత్ సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచించారు. సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే వాలంటీర్లు కన్వీనర్ల సహాయం తీసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా చూడాలన్నారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో తహశీల్దార్ తులసమ్మ, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐకె రహీముల్లా, సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి ,మండల కన్వీనర్ మహేశ్వర్ రాజు, వైసిపి నాయకులు విఆర్ రెడ్డి, వీరనాగిరెడ్డి వెంకట్రాజు, జడ్పిటిసి శివరాంగౌడ్, ఒంగిమళ్ళ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుబ్బరామరాజు, రామచంద్ర రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

అంబేద్కర్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న నూతన కమిటీసభ్యులు

బాస్ నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భారతీయ అంబేద్కర్ సేన (బాస్) మండల ముఖ్య ప్రతినిధుల సమావేశం గురువారం పట్టణంలోని బాస్ కార్యాలయంలో జరిగింది. బి.కొత్త కోట పట్టణ నూతన కమిటీని బాస్ సీనియర్ నాయకులు, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్‌అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కె.వి.రమణ, బాస్ మండల అధ్యక్షులు పలకవెంకటేష్ అధ్యక్షతన ఎన్నుకొన్నారు. భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ బాస్ నాయకత్వంలో నైతిక విలువలతో అంబేద్కర్ ఆలోచన విధానం, కుల నిర్మూలన, స్టేట్ సోషలిజం, సమ సమాజ నిర్మాణ లక్ష్యంగా అంబేద్కర్ ఉద్యమాన్ని సంస్కృతిగా మార్చే దిశగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పట్టణ కమిటీ నూతన అధ్యక్షులుగా నల్లగొల్ల మణి, గౌరవ అధ్యక్షులుగా ఆవుల వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా మల్లెల నరేంద్ర, ఎర్రమట్టి ఓబులేష్, ప్రధానకార్యదర్శిగా కోగరఅంజి, సహాయ కార్య దర్శిగా చెన్నయ్యగారిపల్లి నరేష్, కోశాధికారిగా పి.పురుషోత్తం, ప్రచార కార్యదర్శిగా పెద్ద మునుగొల్ల రెడ్డిశేఖర్, చిరుపల్లి లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనరుగా సొట్ట పురుషోత్తం, కార్యనిర్వాహకులుగా అభి,సొట్ట గణేష్, కాట్నగల్లు ఉదయ్,విక్రమ్,పులికింటి తరుణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సింగన్న, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కోగర మాధవ, బి.కొత్తకోట మండల ఉపాధ్యక్షులు గట్టురాజు, జరపల్లి రామానుజులు, మండల కోశాధికారి రామాంజి, మండల ప్రచార కార్యదర్శి పోగల వెంకటేష్, మాజీఅధ్యక్షులు డాన్‌శీను, పిటిఎం మండల అధ్యక్షులు కాట్నగల్లు రమణ, టి.సదుం కదిరప్ప, సొట్ట గంగాద్రి, మనోహర. బాస్ యువనాయకులు, పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న పాలవెల్లువ : ఎంపిడిఒ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో శుక్రవారం నుండి నిర్వహించు జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ హైదర్‌వల్లి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20న చిట్లూరు పంచాయతీ మజ్జిగవాండ్లపల్లె, 21న కల్పనచెరువు, 23న బండపల్లి పంచాయతీలోని పుత్తుకూరుపల్లి, 24న కొండవాండ్లపల్లి, హసనాపురం, పంచాయతీలోని ఎరంగివాండ్లపల్లి, 25న హసనాపురం పంచాయతీలోని కుమ్మరపల్లి, హసనాపురం కస్బా, సరస్వతి పల్లి గ్రామాలలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో రోటు ఆఫీసర్‌గా సురేష్ కుమార్, మేటర్ ఎపిఎం రెడ్డమ్మ, కో-మేటర్, సిసిలు ఉంటారన్నారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిపిటిసిలు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావాలన్నారు. **గాలివీడు** : మండల వ్యాప్తంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్ నాయక్ పేర్కొన్నారు. అమూల్ డెయిరీ ద్వారా రైతులకు అదనంగా రెండు రూపాయల 90 పైసలు రైతులుకు అందతుందని అన్నారు. నూలివీడు గ్రామపంచాయతీలోని శుక్రవారం నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. 21న చీమలచెరువు, 23న చిమలచెరువుపల్లి, 24న పూలుకుంట, 25న కొర్లకుంట 27న గరుగుపల్లి, 28న గోపనపల్లి పందికొండ అరవీడు గ్రామాలలో జరిగే గ్రామసభలను జయప్రదం చేయాలని ఎంపిడిఒ పేర్కొన్నారు. **ములకలచెరువు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ఉదయం11 గంటలకు మండల సమావేశం జరుగుతుందని ఎంపిపి సాయిలీల తెలిపారు. మార్కెట్ యార్డ్ ఛైర్మెన్, మండల కన్వీనర్, జడ్పిటిసి సభ్యులు, వైస్ ఎంపిపిలు, సింగిల్ విండో ప్రెసిడెంట్, ఆర్‌బికె ఛైర్మన్, సర్పంచుల సంఘం అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, రైతు సంఘం అధ్యక్షులు, కో-ఆప్షన్ మెంబర్ పాల్గొనాలని సూచించారు.

నాణ్యమైన విత్తనాల సరఫరాలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-రామాపురం

నాణ్యమైన పొద్దుతిరుగుడు విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలోని మంగళపల్లి, చిన్న కొండవాండ్లపల్లి, కొలిమికాడపల్లి, రాజు పల్లి, వడ్డేపల్లి, కొవ్వూరు వాండ్లపల్లి, కొమ్మురు వాండ్లపల్లి, గ్రామాలలో గురువారం మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాలలో విత్తనాలు నాణ్యమైనవి ఇవ్వకుండా నాసిరకం విత్తనాలు ఇవ్వడంతో రైతు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో అధికార పార్టీ వారికే విత్తనాలు ఇస్తున్నారని, మిగతా రైతులకు బ్లాక్‌లో రూ.3 నుంచి రూ . 3,500 వరకు ప్యాకెట్ కు డబ్బులు పెట్టి కొనుగోలు చేయవలసి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు అందవలసిన విత్తనాలు నాసిరకంగా పంపిణీ చేయడంతో రైతులు చాలా వరకు నష్టపోతున్నారని అన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలన దురదృష్టంగా మారిందని పేర్కొన్నారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందివ్వడంతో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఎక్కడ చూసినా అవినీతి అరాచకాలు, నాసిరకమైన విత్తనాలును ఇస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. తాగునీటి సమస్య అన్ని గ్రామాలలో ఉందని ప్రజలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఆయన దృష్టికి తెచ్చారని రక్షిత మంచినీటి పథకాలు చెడిపోయిన వాటిని మరమ్మతులు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మధన్ మోహన్, యువరాజ్, గంగిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, చాన్ భాష, నాగభూషణ్ రెడ్డి, కాసిం పీరా, రామ్మోహన్, రవీందర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జికి మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి-నందలూరు

మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె.లత ఆదేశాల మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి మరమ్మతుల పనులు పూర్తయ్యాయి. రైల్వే అండర్ బ్రిడ్జి బాగాలేదని, వాన,నీరు నిలబడి దోమలు పెరుగుతున్నాయని, రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని అడ్వకేట్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఎస్.మహమ్మద్ అలీ నందలూరు కోర్టు నందు అర్జి ఇచ్చారు. ఆ అర్జీ మేరకు కోర్టు వారు రైల్వే వారికి నోటీసు జారీచేశారు. కోర్టు ఆదేశాల మేరకు గడువు లోపల మరమ్మతులు విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పుడు రాకపోకలకు ఏ ఇబ్బందులు లేకుండా అందరూ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డును ఉపయోగించుకుంటున్నారు. ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళ్లడానికి వీలులేదని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి నరసింహులు, ఎస్.మహమ్మద్‌అలీ, హెచ్.ఆనంద్ కుమార్, వి.వినయ్ కుమార్, జి.సుబ్బరామయ్య, ఎస్.నూర్ మహమ్మద్, కోర్టు పోలీసులు, పిఎల్‌విలు పాల్గొన్నారు.

పాడి రైతులను గుర్తించండి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని పాడిపశువుల రైతులను గుర్తించాలని ఎంపిడిఒ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మద్దిరేవుల సచివాలయంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులను గుర్తించి పాలఉత్పత్తి వినియోగం గురించి రైతులకు తెలపాలన్నారు.పాడి రైతులు ఉత్పత్తి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి పాడి రైతు పశువుల పెంపకం, పాల ఉత్పత్తి విధానం, రైతులు వివరాలు సేకరించి పాల ఉత్పత్తి విధానం పాడి రైతులకు అవసరమయ్యే దాన గడ్డి గింజలు మొదలగు చర్యలు ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాడి రైతులను గుర్తించి వారి పేర్లు వివరాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివయ్య, సర్పంచ్ చంద్రమ్మ, వాలంటర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రికెట్ విజేత కేన్ స్పోర్ట్స్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఎస్‌బివిడి సభ ఉన్నత మైదానం నందు పది రోజులపాటు జరిగిన క్రికెట్ పోటీలలో కెన్ స్పోర్ట్స్ మొదటి బహుమతిగా నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పుల్లంపేట యూత్ మరియు కెన్ స్పోర్ట్స్ మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన పుల్లంపేట యూత్ 14 ఓవర్లలో 130 పరుగులు చేశారు. చేదనలో కేన్ స్పోర్ట్స్ టీం 13 ఓవర్లకి 131 పరుగులతో విజయం సాధించింది. మొదటి బహుమతిగా కేన్ స్పోర్ట్స్ కి రూ.20వేలు, రెండవ బహుమతిగా పుల్లంపేట యూత్‌కి రూ.10వేలు దక్కించుకున్నారు. ఆర్గనైజర్ మూగవెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే సంక్రాంతి పోటీలలో మండల వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ క్రికెట్ ను ఇంతటి విజయం సాధించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి క్రీడాకారుడు ఇలాంటి పోటీలలో పాల్గొని కిందిస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి వెళ్లడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.

రేషన్ సకాలంలో అందించాలి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు అందించాల్సిన బాధ్యత డీలర్లతో పాటు ట్రక్కు నిర్వాహకులదేని తహశీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం ఆయన రేషన్ డీలర్లుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు సకాలంలో డిడిలు చెల్లించి రేషన్ సరఫరాకు సహకరించాలని, ట్రక్కు నిర్వాహకులు సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రేషన్ సరుకుల పంపిణీ, తూనికల్లో అవకత వకలు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమీక్షలో డిటి వెంటట్‌రెడ్డి, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే సరుకులను చౌక దుకాణాల డీలర్లు, ఎండియూలు కార్డుదారులకు సకాలంలో పంపిణీ చేయాలని తహశీల్దార్ కళావతి ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లు, ఎండియూలతో సమావేశం జరిగింది. సమావేశంలో డిటి వెంకటరెడ్డి, ఆర్‌ఐ రవి పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రభుత్వం గ్రామీణ ప్రజల కోసం అమలు పరుస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది సకాలంలో తప్పనిసరిగా మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఒ లక్ష్మి ఆదేశించారు. గురువారం ఎద్దులవారిపల్లి, అన్నగారిపల్లెల్లో పర్యటించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎద్దులవారిపల్లెలో హైడ్రో సిఫలాస్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి మహమ్మద్ అలీని పరీక్షించారు. ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లితో ఆరా తీశారు. అనంతరం 104 వాహనరికార్డులను పరీక్షించారు. రోజువారి జరిగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రోగ్రెస్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో కోసవారిపల్లి పిహెచ్‌సి డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి, ఎంపిహెచ్‌ఒ వెంకటరమణ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో పునరుద్ధరణ చేయాలని, శామ్యూల్ ఆనంద్ కుమార్ కమిటీతో కాలయాపన చేయడం సమంజసం కాదని వాల్మీకి సంఘం నాయకులు పులి శ్రీనివాసులుఆరోపించారు. వాల్మీకి సంఘాలకు అతీతంగా వాల్మీకి జాగృతి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పులిశ్రీనివాసులు, సద్దలజయసింహ, కొత్తవుడుంశంకర, గాది భాస్కర, మునగమను రెడ్డిసేఖర్, తవలంమర్రి మంజు,జయరామ్,అరవ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్‌టి జాబితా పునరుద్ధరణ కోసం వాల్మీకి కుటుంబ సభ్యులు రాజకీయ పార్టీలను పక్కన పెట్టి ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. శామ్యూల్ ఆనంద్ కుమార్ ఏక సభ్య కమిటీ కాలవ్యవధి ఈనెల 18 వ తేదీతో ముగిసిందన్నారు. కమిటీ నిర్ణయం ఏమిటో,ఎవరిని కలిసి సమాచారం సేకరించారో ఇప్పటి వరకు చెప్పలేదని అన్నారు. తమ లక్ష్యం వాల్మీకుల ఎస్‌టి సాధన అని ప్రకటించారు. రాష్ట్రంలో ఐదు కోట్ల జనాభా వుంటే కోటి మంది వాల్మీకి బోయలు వున్నారని వివరించారు. రాబోయే ఎన్నికలలో తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వాల్మీకి జాతీ చైతన్యవంతులై చేయి చేయి కలిపి రాబోయే ఎన్నికలలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో పోటీ చేసి మన సత్తా నిరూపించుకుని మనకు జరిగినటువంటి అన్యాయాన్ని మనమే సరిదిద్దుకోనే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.

సిఎంను కలిసిన ఎన్‌జిఒ నేత ప్రసాద్‌యాదవ్

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరినటు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల డిమాండ్స్ సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ ,పెండి ంగ్ డిఎ, జిపిఎఫ్, ఎపిజిఎల్‌ఐ, ఫేసియల్ అటెండ్స్ పై ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు రవికుమార్‌లు ముఖ్యమంత్రి కలిసి ఉద్యోగ సమస్యలు వివరించినట్లు తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

జయరాం నాయుడుకు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

టిడిపి గెలుపునకు కలసికట్టుగా కృషి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపునకు అందరూ కలసికట్టుగా కృషి చేద్దామని మదనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామనేని జయ రామనాయుడు పేర్కొన్నారు. గురువారం రెడ్డివారిపల్లి పంచాయతీ ఎర్రచెటండ్లుకు చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సునీత, టిడిపి నాయకులు నందకుమార్ పిలుపుమేరకు సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉంటూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వైసిపి వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని, ప్రజల సమస్యలపై పోరాడాలని తెలిపారు. నిత్యవసర ధరలను అధికంగా పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తోందని అన్నారు. ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యమ్రాన్ని విస్తృంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాని ఆయన సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంచుపాడు స్వామి, మహేశ్వర రెడ్డి, మదనమోహన్, గంగాధర, చెన్నకేశవులు, రామచంద్రయ్య, శ్రీని వాసులు, సాంబ, నితీష్ కుమార్, పి.గంగాధర, రెడ్డప్ప, పాల్గొన్నారు.

భూమి ఇప్పించండి సారు..!

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ కొత్తపల్లి హరిజనవాడకు చెందిన దూళ్ల జయమ్మ, దూళ్ల వెంకటేశు కుటుంబీకుల తమ తాతల కాలం నాటి నుంచి సాగు చేసుకుంటున్న భూమిని కొత్తపల్లికి చెందిన కొందరు తమదని దౌర్జన్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని భూమి వద్ద నిరసన తెలిపారు. 2262. 2225-3 సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల వరకు ఉందన్నారు. తమకు 1970 అనుభవ పట్టా కూడా ఉందని ప్రస్తుతం తమది కాదని చెప్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అసైన్మెంట్లో పెట్టుకోవడానికి వెళ్లగా అధికారులకు చెప్పి అడ్డుకుంటు న్నారన్నారు. కలెక్టర్‌కు పలుసార్లు విన్నవించినా విఆర్‌ఒగాని, తహశీల్దారు గానీ ఏమాత్రం వచ్చి చూసిన సందర్భాలు లేవన్నారు. గతంలో ఉన్న తహ శీల్దార్ బాలకృష్ణ వచ్చి చూసి కొలిచి ఇచ్చారన్నారు. ఈ విషయమై తహ శీల్దార్‌ను వివరణ కోరగా విచారించి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామాపురం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమణ

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ గువ్వల చెరువు జిత్‌పంజాబీ డాబా సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అశోక్ లైలాండ్ వాహనం ఢీకొని రమణ అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథ మేరకు వివరాలిలా ఉన్నాయి. రామపురం మండలం, కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణ పురానికి చెందిన రమణ గువ్వల చెరువు వైపు నుంచి ఇంటికి నడుస్తూ వస్తుండగా పంజాబీడాబా సమీపానికి వచ్చి రోడ్డు దాటుతుండగా కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న ఎపి39 టిపి5391 నెంబర్ గల అశోక్‌లేలాండ్ వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో తలకు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

మామిడిచెట్లకు నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటివాండ్లపల్లి చెందిన చీకటి చంద్రమోహన్ కు చెందిన150 మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. హసనాపురం గ్రామం సర్వేనెంబర్ 94761లో 52సెంటర్లలో 150 మామిడిచెట్టును పెంచుకున్నారు. వాటి వయసు 8 సంవత్సరాలు. గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి కంచెకు నిప్పంటించి నిప్పు అంటించారు. ఈ మంటల్లో 50 చెట్లకు పైగా పూర్తిగా ధ్వంసం అయినట్లు బాధితుడు వాపోయారు. తన భూమి అడివి ప్రాంతానికి ఆనుకొని ఉండడంతో గొర్రెల కాపరులు నిప్పు పెట్టి ఉండొచ్చనని బాధితుడు వాపోయాడు. 8 సంవత్సరాల పాటు మామిడి చెట్లను తన సొంత బిడ్డల నీరు పోసి పెంచుకున్నామని, కాపు కొచ్చే సమయానికి చెట్లు పూర్తిగా కాలిపోవడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు. సంబంధిత అధికారులు చర్య తీసుకొని ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

మృతి చెందిన అమృత (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-రామసముద్రం

పిల్లలు కలగడంలేదనే మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవీంద్రబాబు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతి బల్లసముద్రం గ్రామానికి చెందిన గణేష్ భార్య అమృత(20) రెండేళ్ల క్రితం వివాహమైంది. వివాహమై రెండేళ్లు గడుస్తున్నా పిల్లలు కలగడం లేదని మనస్తాపానికి గురై గ్రామానికి సమీ పంలో ఉన్న నీటి కుంటలో ఆత్మహత్య చేసుకుంది. గత ఆదివారం మృతురాలు కనిపించడం లేదని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇంతలోనే గ్రామానికి సమీపంలో ఉన్న కుంటలో శవమై తేలడంతో పోలీసులు అక్కడికి చేరుకుని శవాన్ని బయటకు తీసి శవపరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతురాలు తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భూ వివాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-ఓబులవారిపల్లె

మండల కేంద్రంలో భూతగాదాలో దాయాదుల దాడిలో కొమ్మూరు తాండవ కృష్ణ (75) అనే వృద్ధుని తలకు తీవ్ర రక్త గాయం అయ్యింది.కొమ్మూరు తాండవ కృష్ణ తమ సొంత భూమి సర్వే నెంబర్ 458 లో బుధవారం రాళ్లతో హద్దులు ఏర్పరుచుకుంటున్న సందర్భంగా ఈ దాడి జరిగింది. దాయాదులు కొమ్మూరు కృష్ణా రెడ్డి, సుశీలమ్మలు వారి బంధువులు ఈ పొలం తమదని దౌర్జన్యంగా కర్రలతో దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో 75 సంవత్సరాల కొమ్మూరు తాండవ కృష్ణ తలకు తీవ్రంగా గాయం కావడంతో కుటుంబ సభ్యులు రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితులు ఓబులవారి పల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కృష్ణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.